

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం । 6 । ఆగస్టు । 2023 । పేజీలు : 6


## జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు గా గుండెబోయిన జానయ్య యాదవ్



**నల్గొండ, ఆగస్టు 5 (మనం న్యూస్ ) :** యాదవ విద్యావంతుల వేదిక జిల్లా కార్యనిర్వాహక అద్యక్షుడి గా నల్గొండ పట్టణం లోని సిద్దార్థ డిగ్రీ మరియు పిజీ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ గుండెబోయిన జానయ్య యాద్ నియమితులయ్యారు వీరికి యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అద్యక్షుడు ఈరటిబాలరాజు యాదవ్ నియమక పత్రాన్ని అందజేశా రు ఈసందర్భంగా జానయ్య యాదవ్ మాట్లాతు నా నీయమాకానికి తోడుపాటు అందించిన రాష్ట అద్యక్షులు చలకాని వెంకట్ యాదవ్ బొబ్బల గోపాలకృష్ణ యాదవ్ గారికి తరాల పరమేష్ యాదవ్ మరియు అల్లీ వేణు యాదవ్ కృతజ్ఞతలు తెలియజేసారు

## వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం..

# నవజాత శిశువు మృతి..!



- సరైన సమయలో చికిత్స అందిస్తే పాప దక్కేదంటున్న బాధితులు
- సాధారణ కాన్పుల సాకుతో చిన్నారులను చిదిమేస్తున్నారంటూ విమర్శలు
- శిశువు మరణంతో తల్లిదండ్రులు, బంధువుల అరణ్యరోదన
- భవిష్యత్‌లో ఇలాంటి ఘనటలు పునరావృత్తం కాకుండా అధికారులు స్పందించాలి
- తాము చెబుతున్నది పోలీసులు సైతం వినడంలేదని ఆవేదన
- ఆలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవాంటూ డిమాండ్



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 05 మనం న్యూస్:**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుప్రతిలోని మాత శిశు కేంద్రంలో శనివారం వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్ యం కారణంగా నవజాత శిశువు మృతి చెందింది...... విషయంలోకి వెళితే...... మృతి చెందిన చిన్నారి తల్లిదండ్రులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.... పట్టణంలోని మామిళ్ల గడ్డకు చెందిన బొమ్మిశెట్టి మౌనాకు మొదటి కాన్పుకావడంతో గురువారం సాయంత్రం పురిటి నొప్పులతో పాటు బ్లీడింగ్ అవుతుండటంతో జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి భర్త బొమ్మిశెట్టి మధు డెలివరీ కోసం ఆసుపత్రిలోకి తీసుకోచ్చామని పేర్కొన్నారు. అయితే వైద్యులు, సిబ్బంది తన భార్యను పరీక్షించి ఇవి పురిటి నోప్పులు కావని చెప్పడం జరిగిందని, మరుసటి రోజు శుక్రవారం ఉదయం 07:00 గం. డాక్టర్ వచ్చి నార్మల్ డెలివరీ చేశారని...... అప్పుడే పుట్టిన పాప ఉమ్మనీరు, మట్టు ఎక్కువగా తాగ్రడంతో హుటాహుటిన ఆసుపత్రిలోని చిన్నారుల కేంద్రానికి తీసుకెళ్లారని అక్కడ వైద్యులు చిన్నారిని పరీక్షించి 24 గంటలు గడిస్తేగాని ఏమి చెప్పలేమని అన్నారని బాధితుడు ఆవేధన వ్యక్తం చేశాడు..... ఆ రోజు(శుక్రవారం) రాత్రి వరకు కూడా పాప బాగానే ఉందని పాలు పట్టించడం కూడా జరిగిందని, ఇంతలో మరుసటి రోజు శనివారం ఉదయం వైద్యులు మరోసారి పరిశీలించి.. 2లో...

## పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించిన పీడీ కిరణ్‌కుమార్



**పెన్‌పహాడ్, ఆగస్టు05(మనం న్యూస్):** మండల పరిధిలోని గాజుల మాల్కాపురం గ్రామంలో శనివారం జిల్లా డీఆర్‌ఓపీడి కిరణ్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ది పనులను పరిశీలించారు. గ్రామంలో ఉన్న మెగా పల్లె పకృతి వనం క్రీడా ప్రాంగణం, మన ఊరు మన బడి ద్వారా ప్రాధమిక ఉన్నత పాఠశాలలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఆనంతరం గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి అంగన్‌వాడీ కార్యకర్తల పనితీరును పరిశీలించారు. ప్రాధమిక పాఠశాలలో మెను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలిసి బోజనం చేశారు. గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను త్వరలో పూర్తి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ ధనమ్మరామకృష్ణరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో నరేష్, ఏపీవో రవి, పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ



**నడిగుడెం ఆగస్టు 05 మనం న్యూస్:**

సూర్యాపేట జిల్లా దవాఖాన, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి డిఎఫ్ఓ సతీష్‌కూమార్ శనివారం మండల కేంద్రంలోగల జిల్లా పరిషత్ పాఠశాలతో పాటు, పల్లె దవాఖాన, అంగన్‌వాడి కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... మనఊరు, మనబడి పథకం పనులను పరిశీలించి వెంటనే పనులకు సంబంధించిన బిల్లులు వచ్చే విధంగా కృషి చేస్తానని హమి ఇచ్చారు. చదువుతున్న విద్యార్థులతో పాటు బోధించే ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల సమస్యలను అడిగి తెలుసుకుని బోధనపట్ల చర్చించారు. అదేవిధంగా మొక్కలు, పెద్దచెట్లపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉర్దు పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. రిజిస్ట్రర్ పిల్లల హాజర్‌పట్టిక, స్టోర్ రూమ్‌లను క్షున్నంగా పరిశీలించారు. పిల్లలకు గుడ్లు, పౌష్టికాహారం ప్రతి ఒక్కరికి అందేవిధంగా చూడాలని సూచించారు. ఈ తనిఖీలలో ఎంపిడిఓ యాదయ్య, ఎన్‌పిఓ లింగారెడ్డి, హెచ్‌ఎం కనకమ్మ, సర్పంచ్ నాగలక్ష్మీ, అధ్యాపకులు నసీమా, ఎఎన్‌ఎమ్ మహేశ్వరీ, సిబ్బంది సైదమ్మ, లక్ష్మీ, సునితా, రాము, తదితరులు పాల్గోన్నారు.

# గ్రామపంచాయితీ కార్మికుల సమ్మెపై ప్రభుత్వం పట్టువీడాలి





**హుజూర్‌నగర్,ఆగస్టు5,మనంన్యూస్:**
గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని జీపీ కార్మికుల సమస్యపై ప్రభుత్వం పట్టువీడి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ ఉపాధ్యక్షులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పోషనబోయిన హుస్సేన్ అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు శనివారంకు 31వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో వేపల సింగారం గ్రామపంచాయితీకి చెందిన కార్మికురాలు తీవ్ర అస్వస్తతకు గురి కాగా దీక్ష శిభిరంలోనే ఆమెకు వైద్యసేవలందించారు. సీఐటీయూ నాయకులు జీపీ కార్మికులతో కలిసి నిరసనలో పాల్గొని మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేడు జీపీ కార్మికుల సమస్యల పరిష్కారానికై కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్‌రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో....** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కే. యాకూబ్‌పాషా, నియోజకవర్గ ఐఎన్‌టీయూసీ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి అన్నారు. గత 31రోజులుగా ఎంపీడీవో కార్యాలయం ముందు జీపీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిలేదీక్షలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. జీవో 60ప్రకారం తక్షణమే వేతన చట్టం అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు వెంకటమ్మ, ధనలక్ష్మీ, వెంకన్న, సైదులు, జానయ్య, గోపి, శ్రీను, ముత్తయ్య, రమేష్‌లు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైంది



**పెన్‌పహాడ్ ఆగస్టు 05 మనం న్యూస్:**
రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సిఎం కేసిఆర్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలను, ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమైందని తెలంగాణ జనసమితి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చలకూరి గోపి విమర్శించారు. శనివారం మండల పరిధిలోని గాజుల మోల్కాపురం గ్రామంలో తెలంగాణ జాతిపిత జయశంకర్ జయంతిని పురస్కరించుకుని చేపట్టే యాత్రను జయప్రదం చేయాలని యాత్ర గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ..... రాష్ట్రంలోనే కాక నియోజకవర్గంలో మంత్రి జగదీష్‌రెడ్డి సైతం సమగ్ర అభివృద్ధి, మౌళిక వసతుల క ల్పనను సమకూర్చడంలో విఫలమయ్యారని దుయ్యబట్టారు. రానున్న ఎన్నికల్లో జనసమితి పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బచ్చలకూరి నాగరాజు, వీరస్వామి, రాములు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ధర్నాను జయప్రదం చేయండి



**తిరుమలగిరి ఆగస్టు05 మనం న్యూస్:** ఈనెల 9వ తేదిన జిల్లా కేంద్రంలో 10న హైదారాబాద్‌లో జరిగే మహపడావ్ ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టియూ రాష్ట్ర సహాయకార్యదర్శి గంట నాగయ్య, ఎఐటియుసీ ఆర్గనైజింగ్ జిల్లా సెక్రటరీ రాజారాం, సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి యాకలక్ష్మీ, బిఎఫ్‌టియు జిల్లా నాయకులు చామకూరి నర్సయ్యలు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలోని వంగపెల్లి నర్సయ్య ఫంక్షన్ హాలులో తుంగతుర్తి ప్రాంతీయ రౌండ్ టెబుల్ సమావేశం ఆ సంఘాల నేతలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్‌గా ముందుకు తెచ్చిన నరేందర్‌మోడీ ప్రభుత్వం శ్రమ దోపిడికి, కార్మికులను గురి చేస్తుందని విమర్శిచారు. దేశంలో 142 కోట్ల జనాబా ఉంటే అందులో 35 కోట్లకు పైగా అసంఘటిత కార్మికులు ఉన్నారని గుర్తు చేశారు. కార్మిక సంక్షేమం కోసం ఎలాంటి చట్టాలు, హక్కులు జీవోలను తీసుకురాకుండా దుర్భరమైన జీవితాలను కార్మికులు గురిఅవుతున్నారని, కోట్లాది రూపాయలు దేశ సంపదను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతునాడని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘాల నాయకులు సైదులు, మధు, వెంకటేశ్వర్లు, కృష్ణ, రామస్వామి, పున్నయ్య, రఫీ, జనార్ధన్, నర్సిరెడ్డి, మధు, రమేష్, నర్సయ్య, కలింగం, ఉపేందర్, బిక్షం, తదితరులు పాల్గోన్నారు.

# వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం....

# నవజాత శిశువు మృతి.....!

(మొదటి పేజీ తరువాయి)

మృతి చెందింద ని తెలిపారు..... దీంతో ఒక్కసారిగా మృతి చెందిన పాప తండ్రి, బంధువులు రోదిస్తు కన్నీటి పర్యంతమయ్యామని, పాలు పట్టించిన పాప ఇంతలోనే మరణించడంఏమిటా అని మిడీయా ముందు వాపోయారు...... ఇదంతా కేవలం సాధారణ ప్రసవం చేయా లని, టార్గెట్ల కోసం తమ బిడ్డను బలి చేశారని విమర్శించారు...... అదే(గురువారం) రోజు తాము ఎంత బతిమాలాడిన సిబ్బంది డెలివరీ చేయకపోవడంతోనే ఈ ఘటన జరిగిందని మిడీయా ముందు తండ్రి బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సర్కార్ సరైనా వైద్యం అందిస్తుందని చెబుతుంటే క్షేత్రస్థాయిలో మాత్రం కొంతమంది సిబ్బందిపై వైద్యుల నిర్లక్ష్యం మూలాన ఇలాంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని, వైద్యాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇందులోని సిబ్బంది ఎంతో నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శించి బాధితులపైన బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే తమ కోసం కంటున్నారా, ఎవరి చెప్పుకుంటారో చెప్పుకోండంటు బదులిస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఇలాంటి సమయంలో ఎంతో బాధ్యతగా ఉండాల్సిన సిబ్బంది విధినిర్వహణలో ఇలా చేయడం ఎంతవరకు సబబని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా నిరసన తెలుతున్న సమయంలో అక్కడికి చేరుకున్న పోలీసులు తాము చెప్పేది వినకుండానే వైద్యసిబ్బందికి వత్తాసు పలుకుతున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పటికైన క్షేత్రస్థాయిలో సంబంధిత వైద్యాధికారులు మాత శిశు కేంద్రంలో జరిగిన సంఘటన పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిర్లక్ష్యానికి కారణమైన వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని బాధిత బందువులు డిమాండ్ చేస్తున్నారు.

# కార్మికులకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**– మున్సిపల్ వైస్‌చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు**



**హుజూర్‌నగర్,ఆగస్టు5,మనంన్యూస్:** అన్ని వర్గాల కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణ టీఆర్ఎస్ అనుబంధ వంటమాస్టర్ల కార్మిక సంఘం యూనియన్ సమావేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, టీఆర్ఎస్‌కేవి నియోజకవర్గ అధ్యక్షులు పచ్చిపాల ఉపేందర్ పాల్గొని మాట్లాడారు. యూనియన్ సభ్యురాలైన కాసరి నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె యూనియన్ సభ్యత్వం తీసుకోవడం ద్వారా మంజూరైన రూ. 2లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కేఎల్ఎన్‌రావు, ఎస్‌కే. బాజీఉల్లా, వంటమాస్టర్ల యూనియన్ సభ్యులు హసీన, జాన్‌బీ, యాదగిరి, బ్రహ్మం, రాంబాబు, సోములు, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా జేవీఆర్

**హుజూర్‌నగర్,**

**ఆగస్టు5,మనంన్యూస్:**



మున్నూరుకాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మేళ్ళచెర్వు గ్రామానికి చెందిన జల్లేపల్లి వెంకటేశ్వర్లును నియమిస్తూ శనివారం రాష్ట్ర మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్యపటేల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ హరిశంకర్ పటేల్ లు నియామక ఉత్తర్వులు జారీ చేసి నియామక పత్రానికి వారి చేతుల మీదుగా జేవీఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా జేవీఆర్ మాట్లాడుతూ... మున్నూరు కాపు కులస్తుల సమస్యల పరిష్కారానికి, ఐక్యతకు పనిచేస్తానని తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్మి మహేందర్, ఆకుల బాలకృష్ణ, తెల్లారి కృష్ణ, వెంకటేశ్వర్లు, రవీందర్, అశోక్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారం కోసం గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె

- నెల నుంచి సమ్మె చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం
- రోజుకో రకంగా నిరసన వ్యక్తం చేస్తున్న జిపి కార్మికులు
- దుర్గంధం వెదజల్లుతున్న గ్రామపంచాయతీలు



**నల్గొండ –ఆగస్టు 5 (మనం ప్రతినిధి ) :** తమ సమస్యలను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు గత నెల నుండి సమ్మె ప్రారంభించారు. పాలకులు మారారు ప్రభుత్వాలు మారాయి, గాని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. చాలి చాలని వేతనాలతో కుటుంబాన్ని నెట్టుకొస్తూ గ్రామాల్లో పారిశుధ్యం పనులు చేస్తూ జీవనాన్ని కొనసాగిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. నల్గొండ జిల్లాలో 32 మండలాలు ఉండగా అందులో అందులో 844 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 2,640 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు. వీరంతా ఆయా గ్రామపంచాయతీలో ఏళ్ల తరబడి పనిచేస్తూ వస్తున్నారు. అయితే 2019 ముందు వరకు గ్రామపంచాయతీ కార్మికులకు జనాభా ఆధారంగా కేవలం 1500 రూపాయల నుండి 2000 రూపాయల వరకు మాత్రమే చెల్లించేవారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకువచ్చిన నూతన పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రామపంచాయతీ కార్మికులను మల్టీ పర్పస్ వర్కులుగా గుర్తించారు. అనంతరం కార్మికుల వేతనాలను 8500 రూపాయల వరకు పెంచారు.

**– జిపి కార్మికుల ప్రధానమైన డిమాండ్స్**

నల్గొండ జిల్లాలో కూడా అన్ని జిల్లాల లాగానే 32 మండలాల్లోని 2640 మంది జిపి కార్మికులు సమ్మె చేస్తూ వస్తున్నారు. వీరి ప్రధానమైన డిమాండ్స్ ఏమిటంటే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి. పి ఆర్ సి జి ఓ 60 ప్రకారం 19వేల రూపాయల వరకు ప్రతినెల ఇవ్వాలి. ప్రమాదకరమైన మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. కారోబార్, ,బిల్ కలెక్టర్ లకు ప్రత్యేక హోదా కల్పించాలి. జిపి కా ర్మి క ుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ సమ్మె వివరింప చేయాలి. ప్రధానమైన డిమాండ్స్ గ్రామపంచాయతీ కార్మికులవి..





**కంపు కొడుతున్న గ్రామపంచాయతీలు**

నెలరోజుల నుండి గ్రామపంచాయతీ సమ్మె చేస్తూ ఉండడంతో గ్రామపంచాయతీలో కంపు కొడుతున్నది. జిపి కార్మికులు దాదాపు నెల రోజుల నుండి సమ్మె బాట పట్టడంతో గ్రామాలన్నీ దుర్గంధం వెదజల్లుతున్నాయి. అసలే వర్షాకాలం పైగా అంటువ్యాధుల సీజన్ కావడంతో ప్రజలు భయంతో వణికి పోతున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీ కో ట్రాక్టర్ను ఇచ్చి రోజు చెత్తను తరలించేలా ఏర్పాటు చేసింది. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె లేనప్పుడు ప్రజలు తమకు ఇచ్చిన ప్లాస్టిక్ కవర్లు, చెత్తబుటల్లో చెత్త వేసి ఒక మూలన ఉంచేవారు... గ్రామపంచాయతీ ట్రాక్టర్ రాగానే చెత్త అంతా అందులో వేసేవారు. గత నెల రోజుల నుండి గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడం ఇళ్లలోని చెత్త పేరుకుపోవడం, కొంతమంది చెత్త నువ్వ తీసుకెళ్లి సమీపంలోని కాలనీలలో వేస్తూ ఉండడంతో దుర్గంధం వెదజల్లుతుంది. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో ఉండడంతో కొన్ని గ్రామాల్లోని సర్పంచులు ఉప సర్పంచ్ ఎంపిటిసి లు చెత్తను ట్రాక్టర్ ద్వారా తీసుకెళ్లి దూరంగా పడేసి వస్తున్నారు.

**– జిపి కార్మికుల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం**

నెల రోజుల నుండి కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన ఇంతవరకు రాలేదు. దీనితో వారు మనస్థాపానికి గురవుతున్నారు. వలిగొండ మండలం గ్రామపంచాయతీ కార్మికుడు కొండ నరసింహ తమ సమస్యలు పరిష్కరించాలని, అధికారులు చెత్తను తొలగించవద్దని కోరిన అధికారులు వినకపోవడంతో ఆత్మహత్య చేయడానికి పాల్పడ్డాడు. ఇది తెలుసుకుని తోటి కార్మికుల అతన్ని సముదాయించారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటు పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఈ నెల12 న ఉద్యోగులు,ఉపాధ్యాయులు చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి




**కోదాడ,ఆగష్టు 05మనం న్యూస్:** సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ టిఎస్ సిపిఎస్ఇయూ కోదాడ డివిజన్ శాఖ సారథ్యంలో ఈ నెల 12 న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించ నున్నట్లు జిల్ల ప్రధానకార్యదర్శి బడుగుల సైదులు,డివిజన్ అధ్యక్షులు పిడమర్తి అంకులయ్య తెలిపారు.శనివారం కోదాడ పట్టణంలో సిసి రెడ్డి స్కూల్ కేంద్రం లో ఎఫ్ఎల్ఎన్ శిక్షణ కార్యక్రమం లోమట్లడుతూ ఉద్యోగులు,ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.రానున్న సాధారణ ఎన్నికలకు ముందే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ,సామాజిక భద్రత,గ్యారంటీ లేని సిపిఎస్ ను రద్దు చేసి 2 లక్షల ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలకు మేలు చేసే విధంగా పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇట్టి కార్యక్రమాల్లో ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కేంద్రం డైరెక్టర్ ఎం రామారావు,ఇన్చార్జులు వసంత,శ్రీనివాస రావు రిసోర్స్ పర్సన్స్ హమీద్,రవీంద్రరావు,సైదయ్య,శ్రీనివాసరావు సిపిఎస్ యూనియన్ కోదాడ మండల డివిజన్ బాధ్యులు ముక్తార్,శేఖర్,సైదిరెడ్డి, సరిత,స్రవంతి,రమాదేవి, జాన్సి,ధనలక్ష్మి, సత్యవతి,అనంతగిరి,కోదాడ మండలం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం

- నిండు ప్రాణం బలి - స్తంభించిన ట్రాఫిక్



**నాగార్జునసాగర్, ఆగస్టు 5 (మనం న్యూస్):** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ పెద్దవూర మండలం లోని పొట్టిచెలమ సబ్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న వంకుడోతు గోపి మరామత్తుల నిమిత్తం ఎల్సి తీసుకొని విద్యుత్ నిలిపివేయమని కోరగా ఆ విద్యుత్ లేని కాకుండా మరొక విద్యుత్తులైన ఆపి వేయడంతో విద్యుత్ స్తంభం ఎక్కిన లైన్ మాన్ గోపి కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడ మరణించాడు జూనియర్ లైన్మెన్ గోపి మరణానికి కారకులైన లైన్ ఇన్స్పెక్టర్,ఏ ఈ , డి ఈ లను సస్పెండ్ చేయాలని నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ ఎదురు బైఠాయించి రాస్తారోకో నిర్వహిస్తున్న బంధువులు. లిఅనుముల మండల రజక కులవృత్తిదారుల కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో.... ఎడారి నరేష్ రజక అధ్యక్షులు నియోజకవర్గ, నారాయణదాసు అంజయ్య అధ్యక్షులు మండలం, జూపల్లి కృష్ణ అధ్యక్షులు పట్టణ, జూపల్లి కోటేష్ అధ్యక్షులు మండల యూత్, సీనియర్ నాయకులు రేబల్లి వెంకటయ్య, దాచేపల్లి శ్రీను, టేకు శ్రీను, ఖమ్మం పాటి దానయ్య, గోలి శంకర్, యూత్ నాయకులు జూపల్లి సతీష్, అనుముల మహేష్, అనుముల అనిల్, అనుముల నరేష్, మహిళా వృత్తి నాయకురాలు అనుముల లింగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్ యూఐ నాయకుల అక్రమ అరెస్టు

**అడవిదేవులపల్లి, ఆగస్టు 5, (మనం న్యూస్ ):**గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ టీపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చారు. ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరు వెంకట్ ఆదేశాల మేరకు శనివారం అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న ఎన్ఎస్ యూఐ యూత్ కాంగ్రెస్ అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు హనుమ య్య ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్థానిక పోలీస్ స్టేషన్ కి తరలించినారు. . ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హనుమ య్య మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో మా పోరాటాన్ని ఆపలేరని అన్నారు. అరెస్ట్ ఐన వారిలో మండల నాయకులు చెన్నబోయేన శ్రీకాంత్,హనుమంతు సైదయ్య, గణేష్, శ్రీకాంత ఉన్నారు.

## రాజ్ న్యూస్ మేనేజిర్గా పల్లపు గోవర్ధన్



**చింతపల్లి ఆగస్టు 5( మనం న్యూస్):** నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వర నగర్ పట్టణానికి చెందిన పల్లపు గోవర్ధన్ ఖైరతాబాద్ లో భాజపా రాష్ట్ర యువజన నాయకులు గా ప్రఖ్యాతి చెందారు. ఈ మేరకు రాజ్ న్యూస్ యజమాన్యం పల్లపు గోవర్ధన్ ను మేనేజర్గా నియమించడం జరిగింది. సమాజంలోనీ ప్రజలందరికీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాల అమలు విషయంలో పారదర్శకంగా చేపట్టేందుకు అందరూ కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజ్ న్యూస్ నిరంతరము ప్రజలకు అండగా ఉంటూ సమస్యలను వెలికి తీసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన తరుణంలో పలువురు రాజకీయ నాయకులు, పారిశ్రామిక వేత్తలు స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

## అభివృద్ధికి ఆమడ దూరంలో నూతన తండాల గ్రామపంచాయతీలు

- గ్రామాలలో పెరుగుతున్న నిరుద్యోగ సమస్య –గ్రామాలలో రోడ్లు డ్రైనేజీలు అస్తవ్యస్తం:డాక్టర్ అంజి యాదవ్

**కోదాడ,ఆగష్టు 05 మనం న్యూస్:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతాది అనే ఉద్దేశంతో యువత తెలంగాణ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొని ఎంతోమంది ఆత్మబడెదనాలు చేసుకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డది. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక రాష్ట్రంలో ఊహించిన విధంగా అభివృద్ధి జరగలేదు అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు. శనివారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న అనే కార్యక్రమం చిలుకూరు మండల పరిధిలోని జానకి నగర్ తండ,దూదియా తండ,శీతలతండ, నారాయణపురం,సీతారాంపురం,చిలుకూరు గ్రామాలలో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన తండాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని అన్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక ఇంటికొక ఉద్యోగం వస్తదని ఎంతో ఆశతో ఉన్న యువతకు ఉద్యోగాలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని అందువలన గ్రామాలలో నిరుద్యోగ సమస్య పెరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా వెళున్నారని ప్రజలు వాపోతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,మట్టయ్య యాదవ్,రవి,కోటయ్య,రాముడు,శివ,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్,కతిమాల వెంకన్న,చంద్రకళ,గౌతమి,కళావతి మాలోవత్ బాలు,అయ్యప్ప, అప్పారావు,ఎలుగూరి సైదులు గౌడ్ బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలి లక్ష్మి,సునీత,రమణి, నవీన్,అభినవ్, పవన్,నందు,చంటి తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సమస్యలు పట్టని రాష్ట్ర ప్రభుత్వం

## బీసీ విద్యార్థుల జిల్లా అధ్యక్షులు జనార్దన్ గౌడ్

**నల్గొండ –ఆగస్టు 5( మనం ప్రతినిధి) :** బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా కేంద్రంలో క్లాక్ టవర్ సెంటర్ లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని రెండు రోజుల నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి సంఘీభావం తెలిపిన బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్ రెడ్డి , నల్గొండ మండలం వైస్ ఎంపీపీ జిల్లాపెల్లి పరమేష్ , కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ ,తెలుగుదేశం పార్టీ నల్గొండ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్ వి కుమార్ యాదవ్ ,బిజెపి పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి కన్మంత శ్రీదేవి రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు నాగం వర్షిత్ రెడ్డి, అఖిల భారత యాదవ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గంగుల వంశీచంద్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1) %ాజ / ాు / దీజ / జుదీజ% / మైనారిటీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు వెంటనే చెల్లించాలి.

2) బి.సి. సంక్షేమ వసతి గృహాలకు అడ్మిషన్లు ఆన్లైన్ విధానాన్ని ఎత్తివేసి, అందరి విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలి.

3) ఇంజనీరింగ్, పి.జి., డిగ్రీ, ఇంటర్ తదితర కాలేజి కోర్సులు చదివే %ాజ / ాు / దీజ / జుదీజ% విద్యార్థుల పూర్తి ఫీజులు మంజూరు చేయాలి. 4) కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20,000/– వేల రూపాయల స్కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలి..

5) ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియింబర్స్మెంట్ రేటు రూ.1800/– నుండి 15,000/– రూపాయలకు పెంచాలి.



6) %ాజ / ాు / దీజ% కాలేజీ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1500/– నుండి 3,000/ – రూపాయలకు, పాఠశాల %ాజ / ాు / దీజ% హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీలను నెలకు రూ.1100/ – నుండి 2,000/– రూపాయల వరకు పెంచాలి.

7) బి.సి. లకు జనాభా ప్రకారం అదనంగా మరో 120 బి.సి. గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కాళాశాలలు మంజూరు చేయాలి. ఇటీవల ముఖ్యమంత్రి గారు బి.సి.లకు 33 బి.సి. గురుకుల పాఠశాలలు, 15 బి.సి. గురుకుల డిగ్రీ కళాశాలలు మంజూరు చేశారు. బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్. కృష్ణన్న నాయకత్వంలో 120 బి.సి. గురుకుల పాఠశాలలు, 50 డిగ్రీ కళాశాలలు మంజూరు చేయాలని పోరాదుతున్నాము. పూర్తి డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం.

8) %ాజ / ాు / దీజ% విద్యార్థులకు 300 కాలేజి హాస్టళ్ళు కొత్తగా ప్రారంభించాలి.

9) దరఖాస్తు చేసిన విదేశీ విద్యార్థులందరికి "స్టైఫాందు" మంజూరు చేయాలి.

10) బి.సి. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి.

11) కోర్సులు చదివే వారికి ఫీజు రీయింబర్స్ మెంట్ పథకం అమలు చేయాలి.. 12) బి.సి. స్టడీ సర్కిల్ బడ్జెట్ను 200 కోట్ల రూపాయలకు పెంచాలి. 13) 20 వేల కోట్లతో బిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలి.

14) జూనియర్ అడ్వకేట్లకు ఇచ్చే స్టైఫాండు 1000/– రూపాయల నుంచి 10,000/– రూపాయలకు స్టైఫాండు పెంచాలి. 15) నల్లగొండ జిల్లా కేంద్రంలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్నందున కళాశాల మరియు పాఠశాల వసతి గృహాలను అదనంగా మంజూరు చేయాలి.

16) సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు నెలకు ఒక సారి వైద్య పరీక్షలు నిర్వహించాలి.

ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ నరేష్ గౌడ్ ,మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు మండల యాదగిరి యాదవ్ ,బీసీ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మనగోటి శివకుమార్ జిల్లా నాయకులు కొంపల్లి రామన్న గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అయితరాజు సిద్దు ,కాంగ్రెస్ యువజన నాయకుడు చర్లపెల్లి గౌతమ్, మనీ ,పృధ్వి ,మౌనిక ,మనీషా, లక్ష్మి ,శ్రీదేవి ,సౌందర్య ,బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్ ,రమేష్ ఆక మహేష్ ,అబ్బనబోయిన స్వామి ,కిరణ్ ,అంజి ,మహేష్ ,రాజు తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి



**గుండాల,ఆగస్టు 5, (మనం న్యూస్ ):** విద్యార్థులకు ఉపాధ్యాయు లు గుణాత్మక విద్యను అందించేలా కృషి చేయాలని మండల విద్యాధికారి శ్రీధర్ సూచించారు శనివారం రోజున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణిత పాఠ్యాంశంపై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయుడు విద్యా బోధనలో మెలుకువలు పాటించి విద్యార్థులలో గణితం అనే భయాన్ని పారదోని చతుర్విధ ప్రక్రియలు విద్యార్థులు సాధించేలా కృషి చేయాలని తెలిపారు ఉపాధ్యాయులు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థుల ప్రగతికి కృషి చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కండోజు శ్రవణ్ కుమార్ ఆర్ పి లు గుప్తా చిత్తరంజన్ నాగటి వెంకటేష్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ప్రవేశాలకు అడ్మిషనలు ప్రారంభం



**అడవిదేవులపల్లి, ఆగస్టు 5, (మనం న్యూస్ ):** తెలంగాణ ఓపెన్ స్కూల్ 2023-24 విద్యా సంవత్సరంనకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అడవిదేవులపల్లి లో పదో తరగతి మరియు ఇంటర్ ప్రవేశాలకు అడ్మిషన్ లు ప్రారంభం అయినాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎం.డి. అబ్బాస్ అలీ శనివారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. చదువును మధ్యలో ఆపేసిన వారు, చిరుద్యోగులు ,14 సం.ల వయసు పూర్తి అయిన వారు నేరుగా ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యను పూర్తి చేసుకునే అవకాశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఓపెన్ స్కూల్ ద్వారా కల్పించినదని తెలిపారు.ప్రతి మండలంలో ఓపెన్ స్కూల్ సెంటర్ ఉన్నందున మహిళలకు, పలు రకాల వృత్తి వ్యాపార రంగాల్లో ఉన్నవారికి, ఉద్యోగులకు, ప్రజాప్రతినిధులకు, వివిధ సంఘాల సభ్యులకు, సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారికి సువర్ణ అవకాశమని తెలియజేశారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొని వెంటనే అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా కోరినారు.చివరి తేది: 10.8.2023 వరకు అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. దరఖాస్తు చేసుకొనే వారికి కావలసిన సర్టిఫికెట్లు: టి.సి., కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డ్, మూడు ఫోటోలు, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కలదని అన్నారు.పూర్తి వివరములకుబిలిప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,అడవిదేవులపల్లి, 1 కోఆర్డినేటర్ ఎం.డి. అబ్బాస్ అలీ సెల్ నెంబర్ 8801306392 లేదా సహాయ కోఆర్డినేటర్ ఎస్. శ్రీనివాసరావు సెల్ నెంబర్: 9666684807లిబి ను సంప్రదించవలసి ందిగా కోరినారు.

## ట్రాక్టర్ ప్రమాదంలో యువకుడు మృతి

**గుండాల, ఆగస్టు 5, (మనం న్యూస్ ):** మండలంలోని మాసాన్ పెల్లి గ్రామానికి చెందిన యువకుడు గుబ్బ నవీన్ 21 శనివారం రోజున అదే గ్రామానికి చెందిన గుబ్బ సత్తయ్య కు చెందిన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్ తో పొలం దున్నుచుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ తిరగపడడంతో గుబ్బ నవీన్ ట్రాక్టర్ కింద బురదలో కూరుకుపోయి అక్కడికక్కడే మృతి



## తక్షణమే పనులను పూర్తి చేయాలి

**– మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి**



**నల్గొండ ఆగస్టు 5( మనం న్యూస్ ) :** పట్టణంలోని మూడవ వార్డులో గల ఎఫ్సీఐ హమాలి వర్కర్స్ కాలనీ లోని ప్రజలకు త్రాగు నీటి సౌకర్యం కల్పించాలని, వీధిలైట్లను వెంటనే ఏర్పాటు చేయాలని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి సంబంధిత సిబ్బందికి సూచించారు. శనివారం పట్టణంలోని మూడో వార్డులో గల ఎఫ్సీఐ హమాలీ వర్కర్స్ కాలనీలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పర్యటించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి సూచించారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లను ఏర్పాటు చేయాలని, ఖాళీ స్థలంలో క్రీడా ప్రాంగణం, పట్టణ ప్రకృతి వనం ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శానిటేషన్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టి కాలనీ మొత్తాన్ని శుభ్రం చేయాలని సూచించారు. రెవెన్యూ అధికారులు ఇంటి నెంబర్లను కేటాయించాలని సూచించారు. పనులన్నీ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ పి. జానయ్య, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కేవీ. రమణ చారి, మున్సిపల్ ఈఈ రాములు, పబ్లిక్ హెల్త్ ఈఈ జి. సత్యనారాయణ, డి. వెంకన్న, ఏఈ దిలీప్, రవీందర్, శానిటేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యా కుటుంబానికి లక్ష ఆర్థిక సహాయం ప్రకటించిన కంచర్ల కృష్ణారెడ్డి



**మునుగోడు ఆగస్టు 05 (మనం న్యూస్) :** మండల పరిధిలోని కచలాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండల ఆర్గనైజింగ్ కార్యదర్శి జెట్టి గణేష్ ముదిరాజు తండ్రి యాదయ్య (58) అనారోగ్యంతో బాధపడుతు శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి శనివారం వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిస్తూ రూ 1 ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గురిజ రామచంద్రం వైస్ ఎంపీపీ అనంత వీణా స్వామి గౌడ్, ఎంపీటీసీ బొడ్డు శ్రావణి నాగరాజు గౌడ్, ఎండి రఫిక్, బండారి మల్లేష్ కట్కూర్ శంకర్ సిరిగమల్ల కిషోర్ జంగిలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## బజారు మృతి బాధాకరం



**చింతపల్లి ఆగస్టు 5(మనం న్యూస్):** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామానికి చెందిన ఆలంపల్లి బజారు అకాల మృతి బాధాకరమని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.శనివారం పొలెపల్లి రాంనగర్ గ్రామంలో బజారు మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముద్దం జోగయ్య,ఉప సర్పంచ్ ఈరటి పద్మ శేఖర్,బాదేపల్లి నిరంజన్,కొడిదూటి ముత్యాలు, వెంకటంపేట వెంకటేష్,పిట్టల శాయిలు,ఈరటి చిన్న శేఖర్,పడకంటి బాలరాజు,కొప్పుల యాదయ్య,ఈద రాములు ఎనిమిది అబ్బయ్య,పొలె చంద్రయ్య,ఆరెకంటి చంద్రయ్య, ఆలంపల్లి వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు పిట్టల రాములు, గ్రామస్తులు తదితరులున్నారు.

# రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

**– ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి – డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు భారీ ధర్నా**

**నల్గొండ, ఆగస్టు 5 (మనం ప్రతినిధి ) :** రాష్ట్రంలో పనిచేస్తున్న రెండోవ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని ఏఐటియుసి ఆధ్వర్యంలో ఈరోజు నల్గొండ డిఎంహెచ్ఓ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లి%ూ×ుఖజ% జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డిలి మాట్లాడుతూ గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న రెండవ %ూచీవీ% లను నేటికీ పర్మినెంట్ చేయకపోవడం విచారకరమని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని హైదరాబాద్ ధర్నాకు వెళ్తే పోలీసులు అక్రమంగా నిర్బంధించి అరెస్టు చేయడం విచారకరమని అన్నారు. కరోనాలో ప్రాణాలు పణంగా పెట్టి పనిచేసిన ఏఎన్ఎం ల గురించి రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. చేసే పని ఒకే విధానమైనప్పుడు వేతనాల వ్యత్యాసం ఎందుకు ఉంటుందని ప్రశ్నించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కానీ రెండవ ఏఎన్ఎంలకు అది అమలుకావటం లేదని అన్నారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే వారికి వచ్చే జీతం ఏమాత్రం సరిపోవట్లేదు అని అన్నారు రాష్ట్రంలో దాదాపు 4,000 మంది పనిచేస్తున్నారు వారందరినీ పర్మినెంట్ చేయకుండా మళ్లీ కొత్త నోటిఫికేషన్ వేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. 2018 నోటిఫికేషన్30 శాతం వెయిటేజ్ ఇచ్చిన ప్రభుత్వం 2023 నోటిఫికేషన్లు 20 శాతం ఇచ్చి ఏఎన్ఎంలకు తీరని అన్యాయం చేస్తుందని ఆరోపించారు వయసు అనుభవం పెరుగుతుంటే వెయిటేజ్ పెరగాలి తప్ప తగ్గడం ఏంటని అన్నారు. మళ్ళీ ఎగ్జామ్ రాస్తే మెరిట్ ప్రకారం ఉద్యోగాలు ఇస్తామనీ చెప్పడం న్యాయం కాదని తక్షణమే ప్రస్తుతం పని చేస్తున్నా లను రెగ్యులర్ చేయాలని దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. అనంతరం కొండలరావు గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ధర్నా వద్దకు డిఎంహెచ్ఓ గారు వచ్చి ఈ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంల సంఘం జిల్లా నాయకులు లిబి అరుణ, సరళ,బి నాగమణి ,వసంత, వి ఉమా రాణి, జే లలిత, ఏం పార్వతి,పి రత్నకుమారి, కే శోభారాణి , జీ పుష్ప చంద్రకళ, అండమ్మ, గీత, అండాలు, టి మంజుల,సరిత,కే సాలమ్మ, ఎండీ మహబూబ్ అలీ,వి లెనిన్,ఎస్ కృపా, శోబారాని, కే అండమ్మలి, తదితరులు పాల్గొన్నారు.




## గాంధీ విగ్రహానికి కార్మికుల వినతి



**గుండాల, ఆగస్టు 5 (మనం ప్రతినిధి ) :** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ శనివారం రోజున మండల కేంద్రంలోని గ్రంథాలయ ఆవరణలో గల మహాత్మా గాంధీ విగ్రహానికి గ్రామపంచాయతీ కార్మికులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికుల మండల ఉపాధ్యక్షుడు ఇటుకల పరుశరాములు మాట్లాడుతూ నెల రోజుల నుండి తమ న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ సమ్మె బాట పట్టిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 51వ జీవో మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి 60 వ జీవోను అమలుపరిచి ప్రతి కార్మికునికి 19500 రూపాయల కనీస వేతనాన్ని అందించాలని అన్నారు కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందుతే ఆ కుటుంబానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అందించి ఆదుకోవాలని కోరారు వెంటనే ప్రభుత్వం జేఏసీ నాయకులతో సమావేశమై గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి విధులలో చేరేలా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యామగాన్ని గోపాల్ శ్రీను రామకృష్ణ నరసింహ చారి గిరిబాబు ఎల్లయ్య సురేష్ రాములు సాయి కృష్ణ శ్రీశైలం మల్లయ్య యాదయ్య ఇందిరా పాల్గొన్నారు.

## యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్టు



**వలిగొండ, ఆగస్టు 5 (మనం న్యూస్):**

యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హైదరాబాదులో చేపట్టిన అసెంబ్లీ ముట్టడికి వలిగొండ మండలం నుండి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు తరలి వెళ్లకుండా స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో పూసుకురి లింగస్వామి, గొలుసుల దుర్గ, చిన్నపాక నరేంద్ర, విజయ్, రాజు, సాయి, రాంబాబు ఉన్నారు.

## జిల్లా మహాసభను జయప్రదం చేయండి

**మర్రిగూడ, ఆగస్టు 05,మనం న్యూస్:** మర్రిగూడ మండల కేంద్రంలో ఈ నెల 17 న జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల నాయకులు తెలిపారు. ఈ సంఘాల సమావేశానికి జిల్లా తిరుమలేష్ మాదిగ అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథులుగా గడ్డిపర్తి జానకి రామయ్య చౌదరి కందుకూరి సోమన్న మాదిగ బోడ సునీల్ మాదిగలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ " ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ద్వారా అన్ని కులాలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాలలో తగిన అవకాశాలు లభించి సామాజిక న్యాయం అమలు జరుగుతుందని అన్నారు. అందుకే అంబేద్కర్ ఆశయానికి అనుగ ుణంగా ఎస్సీ రిజర్వేషన్ ఫలాలు అందరికి అందించాలనే లక్ష్యంతో మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో 29 ఏండ్లుగా రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు. ఈ పోరాటానికి న్యాయమైన ముగింపు జరగాలని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న పాలకులు పార్లమెంట్ లో బిల్లు పెట్టి ఎస్సీ వర్గీకరణకుడ్ చట్టబద్ధత కల్పిస్తే సమస్య పరిష్కారం జరుగుతుందని అన్నారు. కానీ ఎస్సీ వర్గీకరణ చేపట్టడం పక్కకు పెట్టి ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్న ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని విచ్ఛిన్నం చేసే పని పెట్టుకున్నారని అన్నారు. పాలకులు దళారుల ద్వారా జాతిని విచ్చిన్నం చేస్తున్న కుట్రలో మాదిగ బిడ్డలు బలి కావద్దని అన్నారు.జాతి యావత్తు ఏకమై ఐక్యమత్యంతో ముందుకు సాగి వర్గీకరణ సాధించుకోవడానికి సిద్ధం కావాలని అన్నారు.ఆగస్టు మూడవ వారం హైదరాబాద్ లో జరుగబోయే మాదిగల విశ్వరూప మహాసబ ుకు ప్రతి ఇంటి నుండి తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఎంఎస్పి ఇంచార్జ్ కొమిరి స్వామి మాదిగ, మునుగోడు నియోజకవర్గ పర్యవేక్షకులు పోలేని యాదయ్య మాదిగ ఎమ్మార్పీఎస్ నల్లగొండ జిల్లా కో కన్వీనర్ ఇరిగి శ్రీశైలం మాదిగ, నాగార్జున నియోజకవర్గం ఇంచార్జ్ మడపు శ్రీనివాస్ మాదిగ,ఎమ్మార్పీఎస్ మర్రిగూడ మండల అధ్యక్షులు గ్యార శ్రీనివాస్ మాదిగ, ఉపాధ్యక్షులు ముదిగొండ రమేష్ మాదిగ, భీమనపల్లి అధ్యక్షులు జిల్లా రవి మాదిగ ఉపాధ్యక్షులు వడ్డే రంజిత్ మాదిగ, మహేష్, అనిల్, జిల్లా బన్నీ ,జిల్లా శివ నాంపల్లి మండల ప్రధాన కార్యదర్శి బుషిపాక నరేష్ మాదిగ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## తండ్రినీ హత్య చేసిన ఘటనలో తనయుడికి రిమాండ్ విధింపు

**చింతపల్లి, ఆగస్టు 5( మనం న్యూస్):**

తల్లిదండ్రులను గౌరవించాల్సిన నేటి సమాజంలో సొంత కుమారుడు మద్యానికి బానిసగా మారి పింఛన్ డబ్బులు కొరకు శుక్రవారం తన తండ్రిని క్రూరంగా హత్య చేయడం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల నల్లగొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రానికి చెందిన మల్లయ్య (90) అనే వృద్ధుడు ఆరోగ్యం సహకరించక చాలా ఇబ్బందులు పడుతున్నారు. అతడి భార్య సాయమ్మ మృతి చెందడం జరిగింది. మల్లయ్యకు ముగ్గురు కుమారులు. ఇందులో పెద్ద కుమారుడు బుగ్గయ్య ప్రతినిత్యం పని ముగించుకొని ఇంటికి రావడం జరిగింది. దీంతోపాటు బుగ్గయ్య మద్యానికి బానిసగా మారడం వల్ల తన భార్య ఇంట్లో నుంచి వెళ్ళిపోయింది. ఈ నేపథ్యంలో తన తండ్రి మరి బుగ్గయ్యతో కలిసి జీవిస్తున్నారు. బుగ్గయ్య తండ్రిని మద్యం కోసం 100 రూపాయలు ఇవ్వాలని పదేపదే అడగడం జరిగింది. మల్లయ్య నాకు ఆరోగ్యం సరిగా లేదు డబ్బుల్లేవు అని తెలిచెప్పారు. దీంతో బుగ్గయ్య కర్రతో మల్లె తలపై కొట్టడం జరిగింది. తలకు బలంగా గాయం కావడం వల్ల మల్లయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. దేవరకొండ డిఎస్పి రవిబాబు, సీఐ నవీన్ కుమార్, చింతపల్లి ఎస్ఐ సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో హత్యకు కారణమైన బుగ్గయ్యను శనివారం చింతపల్లి ఎక్స్ రోడ్ వద్ద అదుపులో తీసుకొని రిమాండ్ కు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు

**మోత్కూర్, ఆగస్టు 5( మనం న్యూస్):** మోత్కూర్ మండలం పనకబండ గ్రామంలో శనివారం రిజర్వు బ్యాంకు డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్ మరియు సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ వారి ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా బ్యాంకులపై ఉన్న అభద్రత భావాన్ని తొలగించి ,ఖాతా తెరిచే సమయంలో బ్యాంకుకు సమర్పించవలసిన పత్రాలు, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ఇన్సూరెన్స్ , బడ్జెట్ మరియు రుణం డిపాజిట్ ఖాతాల గురించి సైబర్ క్రైమ్స్ గురించి వివరించారుఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుమలేష్ ఎస్బిఐ ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ ,ఏపీజీవీబీ ఫీల్డ్ ఆఫీసర్ నాగరాజు, అకౌంటెంట్ సత్యవర్షిని, క్యాషియర్ నాగార్జున ,డిస్టిక్ కో ఆర్డినేటర్ నాగరాజు, కౌన్సిలర్లు మహేష్, యుగంధర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## తల్లిపాల వారోత్సవాలు

**తిరుమలగిరి, ఆగస్టు05(మనం న్యూస్):** తిరుమలగిరి మున్సిపాలిటిలోని ఆదర్శనగర్ అంగన్వాడీ కేంద్రం 5వ సెంటర్లో తల్లిపాల వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ మచ్చ శిరీష మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు త్రాగించాలన్నారు. ముర్రుపాలలో అధిక పౌష్టికాహారం ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి. తబిత, ఆశకార్యకర్తలు కె. విజయ, జి. విజయ, అంగన్వాడీ సిబ్బంది రాములమ్మ, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

